క్లుప్తంగా

నేటి నుంచి గురుపౌర్ణమి వేడుకలు



భట్టిప్రోలు: భట్టిప్రోలులోని సాయిబాబా మందిర (ఆలయ) కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రథం సెంటర్‌లోని సాయిబాబా ఆలయంలో సాయినాథ–దత్తాత్రేయ స్వామి వార్ల గురు పౌర్ణమి వేడుకలు బుధవారం నుంచి ప్రారంభమవుతాయని కమిటీ అధ్యక్షుడు తమ్మన రమేష్‌బాబు మంగళవారం తెలిపారు. బుధవారం భట్టిప్రోలు, అద్దేపల్లి పురవీధులలో సాయినామ ప్రచార కార్యక్రమంలో భాగంగా భిక్షాటన, గురువారం స్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకం, అష్టోత్తర పూజలు, మధ్యాహ్నం గురుపౌర్ణమి సందర్భంగా నారాయణ సేవ నిర్వహించనున్నట్లు తెలిపారు.

గల్లంతైన యువకుడిని కాపాడిన పోలీసులు



బాపట్లటౌన్: సముద్ర స్నానం చేస్తూ అలల తాకిడికి గల్లంతైన యువకుడిని కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు మంగళవారం రక్షించారు. గుంటూరులోని మునిస్వామినగర్‌కు చెందిన చిలకా భాస్కర్ తన స్నేహితులతో కలిసి సూర్యలంక సముద్రస్నానానికి వచ్చారు. సముద్రంలో స్నానాలు చేస్తుండగా ఒక్కసారిగా వచ్చిన అలల తాకిడికి సముద్రంలోకి కొట్టుకుపోయారు. గల్లంతైన యువకుడిని తన స్నేహితులు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేదు. దీంతో ఒక్కసారిగా కేకలు వేయడంతో తీరంలో పహారా నిర్వహిస్తున్న సూర్యలంక కోస్టల్ సెక్యూరిటీ ఏఎస్ఐ అద్దంకి చక్రవర్తి, హెడ్ కానిస్టేబుళ్లు హరికృష్ణ, నాగరాజు, హోంగార్డ్ శ్రీనివాసరావు అప్రమత్తమై భాస్కర్‌ను కాపాడారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కొరకు బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం భాస్కర్ ఆరోగ్యం సురక్షితంగా ఉందని మెరైన్ సీఐ లక్ష్మారెడ్డి తెలిపారు.

రెండు కార్లు ఢీ... పలువురికి స్వల్పగాయాలు



బాపట్లటౌన్: రెండు కార్లు ఢీకొని పలువురికి స్వల్పగాయాలైన ఘటన మండలంలోని అప్పికట్ల గ్రామంలో చోటు చేసుకుంది. బాపట్ల నుంచి గుంటూరు వెళ్తున్న కారు, పొన్నూరు నుంచి బాపట్ల వైపు వస్తున్న కారు అప్పికట్ల సమీపంలో ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ఘటనలో బాపట్ల పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ మిండాల వెంకటేశ్వర్లుకు స్వల్ప గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం గుంటూరు తరలించారు. ఈ మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సస్యరక్షణతో నాణ్యమైన దిగుబడులు సాధించాలి

ఏవో విజయరాజు



నిజాంపట్నం: సస్యరక్షణ పద్ధతులను అవలంభించి సాగులో నాణ్యత విలువలతో కూడిన దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి చుక్కా విజయరాజు అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని బావోజీపాలెం రైతు సేవా కేంద్రాల పరిధిలో మంగళవారం రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ కార్యాలయంలో రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచటం జరిగిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పొందేందుకు ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నారు పెంచే పద్ధతులను వివరించారు. అనంతరం గ్రామంలోని సాగు భూములను పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్యకర్తల సమావేశం

వేమూరు: మండల స్థాయి కార్యకర్తల సమావేశం నేడు లక్ష్మీ గణపతి కల్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షులు దాది సుబ్బారావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వరికూటి అశోక్‌బాబు పాల్గొంటారన్నారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మహోన్నత వ్యక్తి వైఎస్సార్

- వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు
- వాడవాడలా దివంగత మహానేత వైఎస్ జయంతి వేడుకలు

పిట్టలవానిపాలెం(కర్లపాలెం): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలు ఆచరణీయమైనవని పిట్టలవానిపాలెం ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు, వైఎస్సార్‌సీపీ బాపట్ల జిల్లా మహిళా అధ్యక్షురాలు ఏట్ర అశ్వనీరెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉయ్యూరు లీలా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు పిట్టలవానిపాలెంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ సీతారామరాజు మాట్లాడుతూ వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసి పేదలకు అండగా నిలిచారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఉయ్యూరు లీలా శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు కృపానందం, దొంతిరెడ్డి సింధు, యువజన విభాగం అధ్యక్షుడు షేక్ మౌలాలీ, నాయకులు హుస్సేన్, బడుగు ప్రకాష్, మాధవరావు, వాలి శివారెడ్డి, కుంటం ప్రసన్నరాజు, దేవేంద్రరాజు, బొలగాని సుబ్బారావు, దోమ వెంకటేశ్వరరెడ్డి, అక్కల శ్రీనివాస్‌రెడ్డి, రుషివర్మ, మోదుగుల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

భట్టిప్రోలు: ప్రతి పేదవాని గుండె చప్పుడులో బతికున్న మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లిలో ఇటీవల దుండగులు వైఎస్సార్ విగ్రహానికి పెట్రోల్ పోసి నిప్పు అంటించిన నేపథ్యంలో కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వైఎస్సార్ జయంతి పురస్కరించుకుని మంగళవారం విగ్రహం వద్ద ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు ప్రజల గుండెలపై దివంగత సీఎం వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని అన్నారు. సంక్షేమానికి మారు పేరుగా నిలిచిన మహోన్నత వ్యక్తి వైఎస్సార్ అని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పార్టీ నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించి కేక్‌లు కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలితకుమారి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, మండల కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు గద్దె సుశీల, కొతరపు పద్మావతి, నాయకులు కుందేటి రమేష్, ఎంఏ రహమాన్, జల్లి జోషికాంత్, మోర్ల సత్యన్నారాయణ, పసుపులేటి శివరామప్రసాద్, పాలాటి హనుమంతరావు, దావూరి నాగమల్లేశ్వరరావు, వేల్పూరి చిన్నారి, వేల్పూరి నాగేశ్వరరావు, గోలి శ్రీనుబాబు, కుక్కల భూషణరావు, జడా రవీంద్ర, జంగం వాసు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పల్లెకోనలో సర్పంచ్ బొల్లెద్దు రాజమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్త దానం చేసిన అశోక్‌బాబు

దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు మంగళవారం బాపట్లలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఆయనతో పాటు 25 మంది యువకులు రక్తదానం చేశారు.

నగరంలో...

నగరం: పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఇంకోల్లు రామకృష్ణ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ జయంతిని మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. నగరంలో జరిగిన కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడుతూ మహనేత వైఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించారన్నారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాగోలు వెంకటేశ్వరావు, కోటేశ్వరావు, కొండలరెడ్డి, టీ బాలకృష్ణ, శాంతిరాజు, ఆలీ బుడ్డా, నాగేశ్వరావు, వెంకటేశ్వరావు పాల్గొన్నారు. మండలంలోని గ్రామాలలో దివంగత నేత వైఎస్ జయంతిని ఘనంగా జరిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు.

గుళ్ళపల్లి క్యాంపు కార్యాలయంలో...

రేపల్లె: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అందించిన సేవలు అజరామరమని వైఎస్సార్‌సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ జయంతి సందర్భంగా చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎవరూ అనారోగ్యంతో ఇబ్బందులు పడరాదని ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి ఆరోగ్య ప్రదాతగా నిలిచారన్నారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెరుగ చంద్రనాగ్ మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికై విశేష కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరూ రాజన్న సేవలను స్మరించుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో కృష్ణా–గుంటూరు జిల్లాల యువజన విభాగం రీజనల్ కో ఆర్డినేటర్ కళ్ళం హరికృష్ణారెడ్డి, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు దొంతుబోయిన కొండలురెడ్డి, మండల కన్వీనర్‌లు కరేటి శేషగిరిరావు, మేడికొండ అనిల్, ఇంకొల్లు రామకృష్ణ, దుండి వెంకట రామిరెడ్డి, నాయకులు నిజాంపట్నం కోటేశ్వరరావు, సాంబశివరెడ్డి, పాగోలు వెంకటేశ్వరరావు, శాంతి రాజు తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరులో...

కొల్లూరు : ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన మాజీ సీఎం వైఎస్సార్ ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్మరణీయ స్థానం సంపాదించారని కొల్లూరు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పలువురు వ్యాఖ్యానించారు. మంగళవారం వైఎస్సార్ జయంతిని పునస్కరించుకొని కొల్లూరు పోలీసు స్టేషన్ సమీపంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ ప్రదాత ఆశయాలను కొనసాగిస్తూ మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల అమలులో కొత్త ఒరవడికి నాంది పలికారని కొనియాడారు. కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుగ్గున మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు బావిరెడ్డి వెంకట్రామయ్య, బుల్లా నవరత్నం, మజీ సర్పంచి తోట రామలింగేశ్వరరావు, నాయకులు బిట్రగుంట సత్యనారాయణ, కూచిపూడి మోషే, దున్న వెంకయ్య, గుంటూరు పవన్‌కుమార్, గాజుల శ్రీనివాసరావు, గరిక రమేష్, కె.దుర్గ, దేవదాస్‌నాయక్, చిల్లా సత్యనారాయణ, కొల్లూరు శ్రీనివాసరావు, దంతాల వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

కర్లపాలెంలో...

కర్లపాలెం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల పెన్నిధిగా పేరుగాంచారని ఎంపీపీ యారం వనజ, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి తెలిపారు. వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు కర్లపాలెంలో ఘనంగా నిర్వహించారు. కర్లపాలెం ఐలాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ భారీ విగ్రహానికి కర్లపాలెం తారక రామానగర్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ వనజ, మార్కెట్ మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, వైస్ ఎంపీపీ పందరబోయిన సుబ్బారావు, సర్పంచ్ అక్కల శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ ఎస్‌కె ఆసిఫ్ అలీ, నాయకులు ఆట్ల నాగేశ్వరరెడ్డి, మందపాటి పరమానందకుమార్, పేరాల వెంకటసురేష్, సలగల ధర్మేంద్ర, దొంతిరెడ్డి శివారెడ్డి, గరిగంటి కిరణ్, షేక్ ఇమ్రాన్, మనోహర్, షంషీర్, యారం ఇసాక్, లకోష్మిరెడ్డి, పందరబోయిన శ్రీనివాసరావు, పెరుగు సాంబశివరావు, పిట్టు వెంకన్నరెడ్డి పాల్గొన్నారు.

వేమూరులో...

వేమూరు: దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు మరవలేమని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు కోగంటి లవకుమార్ తెలిపారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా వేమూరు బస్టాండ్ సెంటర్‌లో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దున్నా మేరీసు బాబు, తలతోటి జిగిన్‌బాబు, గుమ్మడి దానియేలు, వేమూరు గాంధీ, చిలకా సుబ్బారావు, దర్శి శ్రీకాంత్, తలతోటి సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వేమూరు మండలంలోని పలు గ్రామాల్లో రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమర్తలూరులో...

అమర్తలూరు(వేమూరు): మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు అమర్తలూరు మండలంలోని యలవర్రు గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ మండే నాగేశ్వరరావు, మానుకొండ నాయుడమ్మ, తమలపాకుల ప్రేమయ్య, శేర్విన్, మానుకొండ విజయ్ మోహన్, మేషక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చుండూరులో...

చుండూరు(వేమూరు): మహానేత వైఎస్సార్ అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజల మనస్సులో నిలిచిపోయిన మహనీయుడని వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు అన్నారు. చుండూరు మండలంలోని వలివేరులో ఆయన వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పందిపాటి ఏసు, దాట్ల మోహన్ రెడ్డి, అమర్తలూరు ప్రవీణ్, గాదె శివరామకృష్ణ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భట్టిప్రోలులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసిన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వరికూటి అశోక్‌బాబు,పక్కన ప్రజా ప్రతినిధులు



పల్లెకోనలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్, ప్రజా ప్రతినిధులు

రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రాజన్న



రేపల్లె బస్టాండ్ సెంటర్‌లో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ గణేష్ తదితరులు

రేపల్లె: ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకొని, రేపల్లె తీరప్రాంతంలో ఆయన్ను స్మరించుకుంటూ ప్రజలు, నాయకులు నివాళులు అర్పించారు. గ్రామగ్రామాన వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించి ఆయన సేవలను స్మరించుకున్నారు. వ్యవసాయాన్ని పండుగగా మార్చిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి జలయజ్ఞంతో లక్షల ఎకరాలకు సాగు నీరు అందించి మహనీయునిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. రాష్ట్రాన్ని సంక్షేమ దిశగా నడిపించిన రాజన్న జన హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయారన్నారు. ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన అన్ని వర్గాల సంక్షేమంతో రాజన్న పాలనను గుర్తు చేస్తుందన్నారు. తొలుత వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రేపల్లె పట్టణ, మండలాల కన్వీనర్‌లు కరేటి శేషగిరిరావు, మేడికొండ అనిల్, దుండి వెంకట రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చదలవాడ శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి కేవీ కృష్ణారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నిజాంపట్నం కోటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఓబేదు, మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు వీసం నాగలక్ష్మి, నాయకులు యార్లగడ్డ మదన్ మోహన్, చిమటా బాలాజీ, అబ్దుల్ ఖుద్దూష్, నీలా నాంచారయ్య, సజ్జా పద్మావతి, లియాఖత్ భాషా, ఆలా రాజ్‌పాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో రాజన్న జ్ఞాపకాలు శాశ్వతం



రక్తదానం చేసిన మాజీ డిప్యూటీ స్పీకర్ కోన



వెంగళవిహార్‌లోని వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మాజీ డిప్యూటీ స్పీకర్ కోన

బాపట్ల: ప్రజల గుండెల్లో మహానేత వైఎస్సార్ జ్ఞాపకాలు శాశ్వతమని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అన్నారు. మహానేత జయంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని మూర్తిరక్షణ నగర్, డీఎంపల్లి, కర్లపాలెం రోడ్డులోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పాండురంగాపురంలోని మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి యువత జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. స్వయంగా కోన రఘుపతి, వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు రక్తదానం చేసి యువతకు స్ఫూర్తినిచ్చారు. సుమారు 80 మంది రక్తదానం చేశారు. ఈ ఈసందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి మాట్లాడుతూ పాలన అంటే ఇలా ఉండాలని చేసి చూపిన గొప్ప నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి ఒక్కరేనని పేర్కొన్నారు. పులికడుపున పులే పుడుతుంది అన్న చందంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలన ప్రజారంజకంగా సాగిందన్నారు.

మళ్ళీ రాజన్న పాలన తెచ్చుకుందాం: వరికూటి అశోక్‌బాబు

మహానేత వైఎస్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని వరికూటి అశోక్‌బాబు తెలిపారు. చంద్రబాబు మోసపు మాటలు నమ్మి ప్రజలు అధికారాన్ని కట్టబెడితే ఆయన బుద్ధిలో ఏమాత్రం మార్పు రాలేదన్నారు. మళ్ళీ రాజన్న పాలన తెచ్చుకునేందుకు జగనన్న రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు, మరుప్రోలు ఏడుకొండలు రెడ్డి, చేజర్ల నారాయణరెడ్డి, కోకి రాఘవరెడ్డి, యువజన విభాగం రీజనల్ అధ్యక్షులు కె.హరికృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేరుగ చంద్‌నాగ్, నక్కావీరారెడ్డి, దొంతిబోయిన జయభారత్‌రెడ్డి, జోషికాంత్, ఆట్ల ప్రసాదరెడ్డి, రవిశంకర్‌రెడ్డి, ఉరబిండి గోపి, శాయిల మురళి, నర్రావుల వెంకట్రావు, సోహిత్, మౌలాలి, మహ్మద్‌హుస్సేన్, బులిరెడ్డి, జోగి రాజా తదితరలు ఉన్నారు.

సంక్షేమ సారథి వైఎస్సార్

మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి



పాతనందాయపాలెం(కర్లపాలెం): సంక్షేమ సారథి వైఎస్సార్ అని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి చెప్పారు. పాతనందాయపాలెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన వైఎస్సార్ జయంతి కేక్‌ను ఆయన కట్ చేసి గ్రామస్తులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి మరణించి కూడా ప్రజల గుండెల్లో జీవించే ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కావూరి శ్రీనివాసరెడ్డి, పగడం రామచంద్రారెడ్డి, అక్కల రమణారెడ్డి, రావి శ్రీనివాసరెడ్డి, కుంచాల నాగబాబురెడ్డి, రావి నరసారెడ్డి, కావూరి ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న డాక్టర్ గణేష్, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రనాగ్



పిట్టలవానిపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నగరంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొల్లూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కర్లపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వేమూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లవకుమార్



యలవర్రు గ్రామంలో రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు



వలివేరులో వైఎస్సార్ జయంతి వేడుకల్లో కేక్ కట్ చేసిన వరికూటి అశోక్‌బాబు

సంక్షేమ పథకాలు అమల్లో ప్రభుత్వం విఫలం



చుండూరు(వేమూరు): కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పార్టీ అధికార ప్రతినిధి, నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. చుండూరు మండలంలోని వలివేరు గ్రామంలో కల్యాణ మండపంలో బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారమే పరమావధిగా దారిన కనిపించిన వారందరితో చేతులు కలిపి నాడు అడ్డగోలు హామీలు ఇచ్చారన్నారు. నమ్మి ప్రజలు ఓటేశాక వాటి ఊసే ఎత్తడం లేదని ధ్వజమెత్తారు. చంద్రబాబు ప్రజలను ఏ విధంగా మోసం చేశారు, ఏడాదిలో ప్రజలు ఎంత నష్టపోయారు ప్రజలకు తెలియజేయడానికి రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం చేపట్టామన్నారు. అనంతరం చంద్రబాబు మేనిఫెస్టోపై క్యూర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఎంపీపీ జాలాది రూబేను, గాదె శివరామకృష్ణ రెడ్డి, దాట్ల మోహన్ రెడ్డి, వుయ్యూరి అప్పిరెడ్డి, సర్పంచ్ పందపాటి ఏసు, శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరరావు, వెంకట్రామిరెడ్డి చీడేపూడి సాంబరెడ్డి, అమర్తలూరు ప్రవీణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



రేపల్లె: లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని, కనీస వేతనం అమలు చేయాలన్న డిమాండ్‌తో జులై 9న దేశవ్యాప్తంగా జరగనున్న సమ్మెలో భాగంగా రేపల్లె ప్రాంతంలో కార్మికవర్గం సమ్మెలో పాల్గొనాలని సీఐటీయూ బాపట్ల జిల్లా అధ్యక్షుడు సిహెచ్ మణిలాల్ పిలుపునిచ్చారు. వామపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, వివిధ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా నిర్వహించతలపెట్టిన సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా సీఐటీయూ కార్యాలయం నుంచి బస్టాండ్ మీదగా అంకమ్మ చెట్టు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బాపట్ల జిల్లా కౌన్సిల్ సభ్యుడు పడమట బిక్షాలు, నాయకులు ఆశీర్వాధం, నవీన్, వెంకటేశ్వరరావు, వి.బుజ్జి, సుబ్బారావు పాల్గొన్నారు.